# డబల్‌లైట్ స్థితి ద్వారా శ్రమ సమాప్తి అయిపోతుంది ........ 23-12-83

దేశ, విదేశాల నుండి వచ్చిన లవలీన పిల్లలతో బాప్‌దాదా మట్లాడుతున్నారు:-

ఈరోజు దూరదేశంలో ఉండే బాప్‌దాదా దూరదేశీ పిల్లలను కలుసుకోవటానికి వచ్చారు. మీరందరూ కూడా దూరదేశం నుండి వచ్చారు బాప్‌దాదా కూడా దూరదేశం నుండి వచ్చారు. అందరికంటే దూరాతి దూరమైనది మరియు అతి సమీపమైనది బాప్‌దాదా యొక్క దేశం. ఎంత దూరం అంటే ఈ సాకార లోకం యొక్క పరిధికంటే చాలా దూరం, లోకమే ఇంకొకటి. మీరందరూ సాకార లోకం నుండి వచ్చారు మరియు బాప్‌దాదా సాకారలోకం కంటే అతీతంగా పరలోకం నుండి వయా సూక్ష్మవతనంలో బ్రహ్మాబాబాని కూడా తీసుకుని వచ్చారు. మరియు ఎంత దగ్గర అంటే ఒక్క సెకనులో చేరుకోవచ్చు. మీరు రావటానికి ఎన్ని గంటలు పడుతుంది. మరియు ఎంతో శ్రమతో సంపాదించిన ధనం ఇవ్వవలసి ఉంటుంది. దానిని సంపాదించటంలో ఎంత సమయం పడుతుంది. కానీ బాబాకి వతనం నుండి రావటానికి, వెళ్ళటానికి ఏ ఖర్చు అవ్వదు. స్నేహం అనే పెట్టుబడితో సెకనులో చేరుకోవచ్చు ఏమీ శ్రమ అనిపించదు. బాప్‌దాదాకి తెలుసు రాజ్యభాగ్యం పోగొట్టుకున్న తర్వాత పిల్లలు అనేక జన్మలు రకరకాల తనువు, మనస్సు, ధనం యొక్క శ్రమ చేస్తున్నారు. ఎక్కడ విశ్వయజమాన్యం యొక్క కిరీటం, సింహాసనాధికారులు. సర్వప్రాప్తుల యొక్క యజమానులు, ప్రకృతి కూడా దాసీ అటువంటి రాజ్యాధికారి, రాజ్య భాగ్యం గలవారు ఇప్పుడు ఆధీనం అయిపోవటం వలన ఏమి చేస్తున్నారు. ఉద్యోగం చేస్తున్నారు అంటే శ్రమయే కదా. అప్పుడు రాజులుగా ఉండేవారు కానీ ఇప్పుడు సంపాదించుకుని తినే ప్రభుత్వ ఉద్యోగులు అయిపోయారు. ఎన్ని జన్మలు శరీరాన్ని నడిపించుకోవటానికి శరీర నిర్వహణార్ధం కర్మ చేశారు మరియు మనస్సుని బాబాతో జోడించడానికి రకరకాల సాధనాలు అనేక రకాలుగా భక్తి చేశారు మరియు ధనం సంపాదించ డానికి ఎన్ని రకాలుగా ఎన్ని జన్మలలో ఎన్ని రకరకాలు పనులు చేశారు. ఇటువంటి కిరీటం మరియు సింహాసనాధికారులు సుఖం, శాంతిలో పాలింపబడేవారు ఏమేమి చేయవలసివస్తుంది. పిల్లల యొక్క శ్రమను చూసి బాప్‌దాదా శ్రమ నుండి విడిపించి సహజయోగిగా చేశారు. సెకనులో స్వరాజ్యాధికారిగా చేశారు. శ్రమ నుండి విడిపించారు కదా అందరూ అనుకుంటున్నారు. ఉద్యోగం నుండి విడిపించలేదని. కానీ ఇప్పుడు చేసేది అంతా మీ కోసం చేసుకోవటం లేదు ఈశ్వరీయ సేవ కోసం చేస్తున్నారు. ఇప్పుడు "నా పని" అని భావించి చేయటంలేదు నిమిత్తంగా అయ్యి చేస్తున్నారు. అందువలన శ్రమ అనేది ప్రేమలోకి మారిపోయింది. బాబా యొక్క ప్రేమలో సేవ యొక్క ప్రేమలో కలుసుకోవాలి అనే ప్రేమలో కష్టం అనిపించటంలేదు.

రెండవ విషయం చేసిచేయించేవారు శివబాబా, నిమిత్తంగా చేసేవారు మీరు. సర్వశక్తివంతుని బాబా యొక్క శక్తితో అంటే స్మృతి యొక్క సంబంధంతో కేవలం నిమిత్తమాత్రంగా కర్మ చేస్తున్నారు. ఎలాగైతే కరెంట్ ఆధారంగా పెద్ద పెద్ద యంత్రాలు నడుస్తాయి. వాటికి ఆధారం కరెంట్. అలాగే మీరందరూ కూడా ప్రతీ కర్మ చేస్తూ స్మృతి యొక్క సంబంధంతో స్వయం డబల్‌లైట్ అయ్యి నడుస్తున్నారు కదా! ఎక్కడ డబల్‌లైట్ స్థితి ఉంటుందో అక్కడ శ్రమ మరియు కష్టం అనే మాటలు సమాప్తి అయిపోతాయి. ఉద్యోగం నుండి విడిపించలేదు కానీ శ్రమ నుండి విడిపించాను


Created by Universal Document Converter

కదా. భావన మరియు భావం మారిపోయింది కదా. నిమిత్త భావం మరియు ఈశ్వరీయ సేవాభావనగా మారిపోయినవి కదా. ఇప్పుడు కూడా నాది అనే భావన ఉందా? మూడు అడుగుల స్థలాన్ని కూడా బాబా ఇల్లు అంటారు కదా! నా ఇల్లు అని అనరు కదా మీ ఇంటిలో ఉండటంలేదు. బాబా ఇంటిలో ఉంటున్నారు. బాబా యొక్క ఆజ్ఞతో కార్యం చేస్తున్నారు మీ ఇష్టంగా, మీ అవసరాల కారణంగా చేయటం లేదు. ఆజ్ఞ బాబాది దానితో మీరు నిశ్చింతగా మరియు అతీతంగా అయ్యి చేస్తున్నారు. లభించినదంతా బాబాది లేదా సేవ కోసం. శరీరం కోసం అయితే ఉపయోగిస్తున్నారు కానీ శరీరం కూడా మీది కాదు. తనువు, మనస్సు, ధనం అన్నీ బాబాకి ఇచ్చేశారు కదా! కొంచెం వేరుగా పెట్టుకుని ఉంచుకున్నారా. అలా లేరు కదా బాప్‌దాదా పిల్లల యొక్క జన్మజన్మల శ్రమను చూసి ఇప్పటి నుండి అనేక జన్మల వరకూ శ్రమ నుండి విడిపించారు. ఇదే తండ్రి మరియు పిల్లల ప్రేమకు గుర్తు.

ఎలాగైతే మీరందరూ స్పెషల్‌గా కలుసుకోవటానికి వచ్చారో అలాగే బాప్‌దాదా కూడా స్పెషల్‌గా కలుసుకోవటానికి వచ్చారు. బ్రహ్మబాబాకి ఎక్కువ స్నేహం ఉంది. శివబాబాకి అయితే ఉంది కానీ బ్రహ్మబాబాకి ఎక్కువ స్నేహం ఉంది. డబల్ విదేశీయులతో విశేష స్నేహం ఎందుకు ఉంటుంది? బ్రహ్మ అన్నారు - విదేశీ పిల్లలను ఎక్కువ సమయం నుండి ఆహ్వానం చేశారు. ఎన్ని సంవత్సరాల ముందు పిల్లలని ఆహ్వానం చేశారు. ఆ ఆహ్వానంతోనే మీ దేశం నుండి బాబా దగ్గరకు చేరుకున్నారు. చాలా సమయం ఆహ్వానించిన తర్వాత చాలా సమయం తర్వాత వచ్చిన పిల్లలంటే విశేష ప్రేమ ఉంటుంది కదా. బ్రహ్మబాబా చాలా స్నేహంతో సాకార రూపంలో వారసులుగా అయ్యేటందుకు మీ అందరినీ ఆహ్వానం చేశారు. అర్థమైందా వింటున్నారు కదా ఎన్ని సంవత్సరాల ముందు మీకు జన్మనిచ్చారో. గర్భంలోకి అయితే వచ్చారు కానీ సాకార రూపంలోకి తర్వాత వచ్చారు. అందువలన బ్రహ్మబాబాకి విశేష స్నేహం మరియు భవిష్య అదృష్టం తెలుసుకున్నారు కనుక స్నేహం ఉంటుంది.

దేశవిదేశాల యొక్క చాత్రకులైన పిల్లలు అందరికీ కల్పకల్పం యొక్క గారాభ పిల్లలకు, సదా బాబా యొక్క స్నేహంలో లవలీనం అయిపోయే లవలీన ఆత్మలకి బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.

## సంగమయుగం యొక్క రోజులు పండుగ రోజులు మరియు మజా జరుపుకునే రోజులు ...... 25-12-83

క్రిస్‌మస్ సందర్భంగా వృక్షపతి శివబాబా తన అదృష్ట సితారలు అయిన పిల్లలతో మాట్లాడుతున్నారు :-

ఈరోజు ఉన్నతోన్నతమైన తండ్రి ఉన్నతోన్నతమైన పిల్లలకి క్రిస్‌మస్ శుభాకాంక్షలు ఇస్తున్నారు. కిస్‌మిస్ కంటే మధురమైన పిల్లలకు క్రిస్‌మస్ శుభాకాంక్షలు ఇస్తున్నారు. సంగమయుగం యొక్క రోజులు ఉన్నతోన్నతమైన రోజులు, చెడు రోజులు సమాప్తి అయిపోయి సంతోషం, ఉత్సాహంలో ఉండే ఉత్సవం యొక్క రోజులు సంగమయుగం. ఈ క్రిస్‌మస్ సందర్భంగా


Created by Universal Document Converter